ఖుర్ఆన్, మన ప్రవక్త, వారి అనుచరులు మరియు మన మహాత్ముల విజ్ఞాన వాహకం

మాస పత్రిక

పైగామ్ ఎ హిదాయత్

(దైవసందేశం)

VOLUME 2 ISSUE 2 FEBRUARY 2014

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్

నాజిమ్, ఇదారా అప్రఫుల్ ఉలూమ్

మెంబర్‌షిప్ రుసుము వివరాలు

సంచిక వెల - రూ 20/- సంవత్సర రుసుము - రూ 200/-

ఎకౌంట్ పేరు: MOHD ABDUL QAVI, ఎకౌంట్ నెంబర్: 035210011034204

బాంక్ మరియు బ్రాంచ్: ANDHRA BANK, MALAKPET BRANCH

నేను, ముహమ్మద్ అబ్దుల్ ఖవీ, ప్రింట్ లైన్ ప్రింటర్స్ నుండి ఈ పత్రికను ముద్రించి ఇదారా అప్రఫుల్ ఉలూమ్ ట్రస్ట్, హైదరాబాదు తరుపున ప్రవేశ పెడుతున్నాను.

Published at:17-1-391/M/13, Khaja Bagh Colony, Saidabad, Hyderabad - 59. Phone: 040-24070681 Fax: 040-24071131: 7702234385

www.idara.info E-mail: paigamehidayath@yahoo.com

విషయ సూచిక

1.	సంపాదకీయం	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	3
2.	అల్లాహ్ యొక్క ప్రవచనాలు	ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్	9
3.	సందేశం	మౌలానా సులైమాన్ మజాహిరీ	13
4.	కాదియానియత్	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	19
5.	దర్సె ఖుర్ఆన్	ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్	25
6.	జికిరె హబీబ్	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	28
7.	ఇస్లామీ చరిత్ర-10		30
8.	ఇంటర్నెట్	మౌలానా మక్బూల్ ఎహ్మద్ మిఫ్తాహీ	31
9.	అకాయిదె ఇస్లాం (ఉర్దూలో)		34

ఇప్పుడు చందా దారుల సులభంగా సంవత్సర రుసుమును క్రింద ఇవ్వబడిన బాంకు ఖాతాలో జమ చేయవచ్చు

Name of the account holder: MOHD ABDUL QAVI

Name of the Bank & Branch: ANDHRA BANK, MALAKPET

Account Number: 035210011034204

ఉత్తర ప్రత్యుత్తరాల కొరకు చిరునామా

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్, 17-1-391/M/13, ఖాజా బాగ్ కాలనీ, సయీదాబాదు, హైదరాబాదు - 500059. ఫోను నం. 7702234385

సంపాదకీయం

ఒక ముఖ్య గమనిక

క్రిందటి నెల పత్రికలో టెక్నికల్ లోపం వల్ల ఒత్తులు అచ్చు కాలేదు. పాఠకుల కోరిక మేరకు క్రిందటి నెల ప్రచురించిన సంపాదకీయం మరియు ఖుర్ఆను ప్రవచనాలను తిరిగి ఈ నెల సంచికలో ప్రచురించడం జరుగుతున్నది. ఈ విషయంలో సహృదయంతో మాతో పటు సహకరిస్తారని ఆశిస్తూ...

సంపాదకులు

డిసెంబరు 29, 2013న మన విద్యాలయం అయిన మదరసా అష్రఫుల్ ఉలూమ్ హైదరాబాదులో 82 మంది క్రొత్తగా హాఫిజ్‌లు అయిన పిల్లలకు మరియు 49 ఇఫ్తా పూర్తి చేసిన ముఫ్తీలకు పట్టాలు అందించే స్నాతకోత్సవం జరిగింది. ఈ ప్రోగ్రామ్ కొరకు మౌలానా యహ్‌యా నోమానీ దామత్‌బరకాతుహుమ్, మొహతమిమ్, అల్ మఅదుల్ ఆలీ అద్దరసతుల్ ఇస్లామియ్యా, లఖ్నౌ గారు ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సంధర్భంగా మనందరి ప్రియతమ నాజిమ్, మౌలానా అబ్దుల్ ఖవీ మద్దజిల్లుహూ గారు స్నాతకోత్సవానికి విచ్చేసిన అతిధులను, తల్లిదండ్రులను, విధ్యార్ధులను ఉద్దేశించి రెండు అతి ముఖ్యమైన సందేశాలు అందించారు. ఆ రెంటిలో నుండి ఈ నెల ఫైగామ్ ఎ హిదాయత్ యొక్క పాఠకుల కొరకు తెలుగులో అనువదించి ప్రురించడం జరిగింది. ఆ సందేశం వారి మాటల్లోనే.....

ప్రతీ సంవత్సరం, వార్షికోత్సవానికి వచ్చే జనం ఎక్కువ అయినప్పుడు, ఈ మదరసాలో చదివే పిల్లలను మసీదులోకి గాని మదరసాలోకి గానీ పంపడం జరుగుతూ వచ్చింది. అతిధులకోసం చోటు ఇవ్వమని వాళ్ళకి నచ్చ చెప్పి, ఉత్సవ ప్రాంగణం నుండి లోనికి పంపించడం జరుగుతూ వచ్చింది. ఇలా చేయడం వల్ల పిల్లలు, గురువులను మరియు ఉత్సవానికి అతిధులుగా విచ్చేసే పెద్ద పెద్ద పండితులను చూడలేకపోతున్నామని విన్నవించుకున్నారు. అందువల్ల ఈ సంవత్సరపు వార్షికోత్సవంలో వీరిని ఇక్కడే కూర్చోబెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. పిల్లలు! మిమ్ములను లోనికైతే పంపట్లేదు కాని అతిధుల గౌరవార్ధం వారికి చోటు కల్పించే ఉద్దేశ్యంతో కొంచెం కొంచెం దగ్గరగా జరిగి కూర్చోండి. కష్టంగా ఉంటుంది, కొద్దిగా ఓపిక పట్టండి. ఇన్షాఅల్లాహ్ దీని వల్ల మనకు లాభాన్ని చేకూరుతుంది. ఇంకా ఆ వైపు ఎండగా ఉంది. కొంత సేపటికి నీడ

వస్తుంది. స్టేజికి ఎడమ వైపు కూడా కొంత ఖాళీగా ఉంది. అక్కడ కూడా కూర్చోవచ్చు. అలా చేయడం వలన వెనుక ఉన్న వారికి కొంత చోటు లభిస్తుంది.

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్. అల్హమ్దులిల్లాహి నహ్మదుహూ వ నస్తయీనుహూ వ నస్తగ్ఫిరుహూ వ నుత్మినుబిహీ వ నతవక్కలు అలైహ్, వ నౌజుబిల్లాహి మిన్ షురూరి అన్ఫుసినా వ సయ్యిఆతి ఆమాలినా, మన్యఁ యహ్దిహిల్లాహు ఫలా ముజిల్లలహ్ వమన్యఁ యుజ్లిల్లాహు ఫలా హాదియలహ్, వ నష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లా షరీకలహూ న నష్హదు అన్న సయ్యిదినా వ నబియ్యినా వ హబీబనా వ ఇమామనా వ మౌలానా ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలహూ. సల్లల్లాహు తఆలా ఆలిహీ వ అస్హాబిహీ వ అజ్వాజిహ్ వ బారక తస్లీమన్ కసీరన్ కసీరా. అమ్మాబాద్.

గౌరవనీయులైన పండితులకి, పెద్దవారికి, స్నేహితులకి, శ్రేయోభిలాషలకి మరియు పెద్ద సంఖ్యలో పర్దా వెనుక కూర్చుని ఉన్న గౌరవనీయులైన అమ్మలకు మరియు తోబుట్టువులకు, అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహి వ బరకాతుహూ.

అల్లాహ్ తాఆలా తన అమితమైన కరుణతో మనకు ఇచ్చిన కోటానుకోట్ల నియమత్‌లలో ముఖ్యమైనవి మరియు మహత్తరమైనవి, ఒకటి దివ్య గ్రంధమైన ఖర్ఆన్ ఎ కరీమ్ మరియు రెండవది ఆ వ్యక్తిత్వం, ఎవరి మనసుపైనైతే ఈ ఖుర్ఆన్ ఎ కరీమ్ అవతరించిందో అంటే ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు.

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు వచ్చిన తరువాతనే దారి తప్పిపోయి నేరాలు, దారుణాల ఊబిలో కూరుకుపోయిన ఈ మానవత్వం, సరియైన దారి పై నడవసాగింది. లోకానికి తెలుసు, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు రాక ముందు, ఈ లోకంలో తూర్పు నుండి పడమర వరకు అల్లర్లతో రగిలిపోయి ఉంది. భూమి, నీరు, ఆకాశం అనే తారతమ్యం లేకుండా ప్రపంచం మొత్తం అల్లర్లతో నిండిపోయి ఉంది. మానవత్వం సిగ్గుతో తలెత్తుకోలేని పరిస్థితి నెలకొని ఉంది. వివరాలకి, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి జీవిత చరిత్రను చదవడం ద్వారా వారి పుట్టుకకు ముందు ప్రపంచంలో జరిగిన సంఘటలను తెలుసుకోవచ్చు. మన దేశానికి చెందిన పండితులు, మౌలానా అబుల్ హసన్ అలీ నద్వీ రహిమహుముల్లాహ్ గారు 'నబీ ఎ రెహ్మత్' అను పుస్తకాన్ని వ్రాసారు. అందులో మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి జీవిత చరిత్రతో పాటు వారు రాక

ముందు లోకంలో జరిగిన వాస్తవ సంఘటనలను చారిత్రక ఆధారాలతో సహా రచించారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు పుట్టినప్పటి పరిస్థుతులను సరిగ్గా తెలుసుకోకుండా, మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి మహోన్నతమైన వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవడం అసంభవం. ఆ పరిస్థుతులను తెలుసుకున్నాకే మనకు అర్థం అవుతుంది, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఎటువంటి పరిస్థుతులను ఎలా మార్చారన్న సంగతి.

మనందరిలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు ఆలైహి వసల్లమ్ గారి పై ప్రేమా అభిమానాలు ఉన్నాయి. కానీ, ఈ ప్రేమాభిమానాలు మన మనసులో ఒక సాంప్రదాయంగానో లేక చట్టానికి లోబడో ఉన్నాయి. వాస్తవంగా చెప్పాలంటే, మనలో మరియు మన మనసులలో ప్రవక్త సల్లలాహు అలైహి వసల్లమ్ గారి నిజమైన ప్రేమాభిమానాలు పుట్టనేలేదని చెప్పాలి. గౌరవాభిమానాలు సరియైన రీతిలో పుట్టాలంటే వారి గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆలోచించండి, వారి గురించి సరిగ్గా తెలుసుకోకుండా, నిజమైన గౌరవ ప్రేమాభిమానాలు ఎలా పుడతాయి?

ఒకరకంగా చెప్పాలంటే, చట్టరీత్యా వారు మన ప్రవక్త, అందుకనే వారిపై గౌరవ ప్రేమాభిమానాలు కూడా చట్టరీతిగానే ఉన్నాయి. వాస్తవమైన గౌరవాభిమానాలు మనలో ఉండాలనుకుంటే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వ్యక్తిత్వాన్ని గురించి తప్పక తెలుసుకోవాలి. ఎప్పుడైతే మనము ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి గురించి, వారి జీవిత చరిత్ర గురించి, వారి ఆచరణల గురించి, వారి ఆహ్వానాన్ని గురించి, వారి త్యాగాన్ని గురించి, తోటి వారితో వారి కొనసాగించిన అనుబంధాన్ని గురించి తెలుసుకున్నరోజు, ఇన్షాఅల్లాహ్, మనము వారి గురించి సరిగ్గా తెలుసుకో –గలుగుతాము. అలా తెలుసుకున్నరోజు వారి పై వాస్తవమైన గౌరవాభిమానాలు కూడా వాటంతట అవే పుడతాయి. మరియు, ఎవరి మనసులోనైతే ఒక వ్యక్తి పై గౌరవ ప్రేమాభిమానాలు ఉంటాయో, అతడు ఆ వ్యక్తి యొక్క అవిధేయుడు, నమ్మకద్రోహి ఎన్నటికీ కాలేడు.

ముఖ్యంగా ఇక్కడ తెలుసుకోవలసింది ఏమనగా, విశ్వాసులకు ఉండవలసిన అతిముఖ్యమైన అవసరం 'ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి పరిజ్ఞానం'. ఇమామ్ ఇబ్నె ఖయ్యిమ్ రెహ్మతుల్లాహి అలైహి గారు, తాను రచించిన ఒక పుస్తకంలో ఇలా పేర్కొన్నారు 'మానవాళికి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి పరిజ్ఞానం

అంటే వారి గురించి తెలుసుకోవడం ఎంతగా అవసరమంటే కళ్ళకు చూపు ఎంత అవసరమో అంత కంటే ఎక్కువ అవసరము'. అంతే కాక 'శరీరానికి జీవం ఎంత ముఖ్యమో, ఈ ఉమ్మత్‌కు ఆఖరి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి గురించి తెలుసుకోవడం అంత కంటే ముఖ్యము' అని తెలిపారు.

ఇంకా, ప్రపంచంలోని పరిస్థుతులు ఎంత విషమంగా తయారయినా సరే మరియు ఎంతటి బలమైన వ్యతిరేక పవనాలు వీచినా సరే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసలమ్ గారితో మన అనుబంధం సరిగ్గా ఉంటే కనుక పరిస్థుతులకు మనం భయపడాల్సిన అవసరం లేదు. ఎటువంటి పరిస్థుతులనైనా సరి దిద్దవచ్చు. అల్లాహ్, తన కరుణాకటాక్షాలతో పరిస్థుతులను మనకు అనుకూలంగా మార్చివేస్తారు' అని కూడా పేర్కొన్నారు. ఇంకా, 'ఇప్పుడు నేను ఈ ప్రపంచంలోని పరిస్థుతులను మారుతుండడాన్ని చూస్తున్నాను. ఇక ఈ పరిస్థుతులను తిరిగి అల్లాహ్ మెచ్చిన పరిస్థుతులుగా మార్చాలంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి జీవిత చరిత్ర మరియు వారి ఆచరణలను మరియు వారి బోధనలను మానవాళి వద్దకు చేర్చడమే, అని నా మనఃసాక్షి నమ్ముతాను. ఇదే విషయం వెల్లడించడానికి నేను జాదుల్ మఆద్ ఫీ హదియు ఖైరుల్ ఇబాద్ ఫీ హద్‌యి ఖైరిల్ ఇబాద్ అనే ఈ పుస్తకాన్ని ఆధారాలతో సహా రాస్తున్నాను' అని కూడా పేర్కొన్నారు.

ఓ నా సహోదరులారా! ఒక్క మాట, ఈ యొక్క స్నాతకోత్సవము యొక్క వేదిక నుండి మా యొక్క విద్యాలయం తరుపున సందేశం రూపంలో ఇక్కడ ఉన్న అభిమానులకు మరియు ఈ మదరసాతో ఉన్న అనుబంధం వల్ల వచ్చిన వారికి, పిల్లల యొక్క తల్లిదండ్రులకు, మహిళలతో చెప్పదలచినది ఏమనగా 'మనము ఉత్తీర్ణులు అవ్వాలన్నా లేక ఈ లోకంలో ప్రస్తుతమున్న కఠినమైన మరియు మభ్య పెట్టే పరిస్థుతుల నుండి మనను మరియు మనలో ఉన్న విశ్వాసాన్ని కాపాడుకుంటూ మరణానంతరం సమాధి వరకు క్షేమంగా తీసుకువెళ్ళాలన్నా, *మనందరి ఇమామునా మౌలానా ఖుద్వతునా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి పై మనఃసాక్షిగా గౌరవ ప్రేమాభిమానాలు ఉండి తీరాల్సిందే.*

ప్రేమ పేరుతో రంగులు పులుముకుంటూ పిచ్చి గంతులు వేసేవారిలో నిజమైన ప్రేమాభిమానాలు ఉండవు. ప్రేమ పేరుతో ఊళ్ళని రంగులుతో అల్లిన వారు మరియు ఊళ్ళని వెలుతుర్లతో నింపేవారు తమ మనసుని నూర్‌తో నింపుకోలేరు. మనసులో నూర్ అంటే వెలుగు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారితో నిజమైన అనుబంధం

కలిగి ఉంటేనే పుడుతుంది. నిజమైన ప్రేమాభిమానాలతోనే మనస్సులు వెలుగుతాయి. అదే, నిజమైన ఈ నూర్ అంటే వెలుగు లేనిచో ప్రపంచం మొత్తాన్ని వెలుగులతో నింపినా ఏమి లాభం ఉండదు. ఈ ప్రపంచాన్ని వెలుగులతో నింపితే ఏమి లాభం?

ఎప్పుడైతే మనము మన సమాధులలో ఒంటరిగా ఉంటామో, అప్పుడు వెలుగు అవసరం పడుతుంది. ఆ సమాధిలో ఒంటరిగానే ఉండాల్సి వస్తుంది. అక్కడ చిమ్మ చీకటిగా ఉంటుంది. ఒక వైపు భయం, వణుకు అన్నీ కలుగుతూ ఉంటాయి. అప్పుడు దైవ దూత మన ముందుకు వచ్చి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వైపు చూపుతూ 'వీరు ఎవరు?' అని అడుతాడు. ఆ సమయంలో అవసరమౌతుంది, ఒక వెలుగు. ఆ వెలుగే 'ప్రవక్త గారి ప్రేమాభిమానాల వల్ల పుట్టే వెలుగు'. ఆ వెలుగు మన మనసుల లోపల ఉంటే మనము ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని గుర్తించగలుగుతాము. ఆ వెలుగే లేక పోతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని గుర్తుపట్టలేము. ఇవి ఒట్టి మాటలు కావు.

హదీసులో ఇలా చెప్పబడి ఉంది, 'కొందరు అదృష్టవంతులు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని గుర్తించగలుగుతారు. మరి కొందరు దురదృష్టవంతులు, గుర్తించలేక తమ దుదృష్టం పై ఏడుస్తూ పెడబొబ్బలు పెడుతూ ఉంటారు. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అది ఏమిటంటే, మనస్సులో వెలుగు లేని కారణంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని గుర్తుపట్టలేని దౌర్భాగ్యులు, ఇహలోకంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి గురించి తెలుసే ఉంటారు. కానీ సమాధులలో దైవదూతలు అడిగినప్పుడు మాత్రం చెప్పలేకపోతారు.

హజ్రత్ యూసుఫ్ సాహబ్ కాంధల్వీ రెహ్మతుల్లాహి అలైహి గారు ఇలా చెబుతూ ఉంటారు, 'ఈ లోకంలో నాలుక యొక్క సంబంధం పరిజ్ఞానంతో కూడుకుని ఉంటుంది. దేని జ్ఞానం అయితే ఉందో దాని గురించి చెబుతూ ఉంటాము. అదే, సమాధిలో నాలుక యొక్క బంధం ఆ వ్యక్తి ఇహలోకంలో చేసి వచ్చిన ఆచరణలతో ముడివేయబడుతుంది. అంటే వేటిపై ఆచరించేవాడో దాని గురించి చెబుతాడు మరియు దేనినైతే ఆచరించలేదో దాని గురించి చెప్పలేడు'.

ఖర్ఆన్‌లో ఇలా చెప్పబడి ఉంది,

'వమన్ఁ యుతియిల్లాహ వ ర్రసూల, ఫ ఉలాయిక మఅల్లజీన అన్ అమల్లాహు అలైహిమ్ మిన్నన్ననబియ్యీన వస్ సిద్దీకీన వష్ షుహదాఇ వస్ సాలిహీన వ హసున ఉలాయిక రఫీకా.

وَمَنْ يُّطِعِ اللّٰهَ وَالرَّسُوْلَ فَاُولٰٓئِكَ مَعَ الَّذِيْنَ
اَنْعَمَ اللّٰهُ عَلَيْهِمْ مِّنَ النَّبِيّٖنَ وَالصِّدِّيْقِيْنَ
وَالشُّهَدَآءِ وَالصّٰلِحِيْنَ ۚ وَحَسُنَ اُولٰٓئِكَ رَفِيْقًا ۝

అంటే 'మనము అల్లాహ్ మరియు ప్రవక్తలకు విధేయులై ఉంటే, అల్లాహ్ తన అనుగ్రహంతో మనను ప్రవక్తలతో, సత్యవంతులతో మరియు ఇస్లాం కోసం ప్రాణాల అర్పించిన అమర వీరులతో మరియు పుణ్యాత్ములతో ఉంచుతారు. మరియు అలాంటి వారితో కలిసి ఉండడం ఎంతో ఉత్తమమైనది' అని అర్థం.

అందుకే, ఈ స్నాతకోత్సవానికి వచ్చేసిన ప్రతీ మగ మరియు ఆడవారు వెళ్ళేటప్పుడు తమతో పాటూ ఈ సందేశాన్ని తీసుకువెళ్ళవలసిందిగా కోరుతున్నాను–మన పై విధి చేయబడిన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి హక్కులను తూ.చా తప్పకుండా పాటించాలి. ఆ హక్కులు నాలుగు. 'ఎవరైతే వారిని విశ్వసించారో, మరియు వారి పై గౌరవ మర్యాదలు చూపారో, ఎవరైతే వారి యొక్క ధర్మం కొరకు సహాయసహకారాలు అందించారో మరియు ఎవరైతే వారి పై అవతరించిన నూర్ అంటే ఖుర్ఆన్ పై పూర్తిగా విశ్వసించి దాని ప్రకారం నడుచుకున్నారో, వీరే ఉత్తీర్ణులు అవుతారు. వీరు తప్ప మరెవ్వరినీ ఉత్తీర్ణులు, అంతిమ విజయం పొందినవారు అని ఖుర్ఆన్ చెప్పలేదు.

ఓ అల్లాహ్! ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి పై ఉండవలసిన నిజమైన ప్రేమ,గౌరవాభిమానాల వెలుగుతో మా అందరి మనసులను దేదీప్యమానంగా వెలిగేలా చేయి. అంతే కాక ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఆచరణలను మనఃసాక్షిగా *ఆచరించేలా* మమ్మల్ని దీవించండి. (ఆమీన్)

వస్సలామ్

పైగామె హిదాయత్ వ్యవస్థాపకులు మరియు పర్యవేక్షకులు

ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

నాజిమ్, ఇదారా అషఫుల్ ఉలూమ్ ట్రస్ట్, హైదరాబాదు

అల్లాహ్ యొక్క ప్రవచనాలు

ముఫ్తీ ముహమ్మద్ తకీ ఉస్మానీ సాహబ్

సూరతుల్ అత్‌లా

ఈ సూరత్ మక్కీ అంటే మక్కాలో అవతరించింది. ఖుర్‌ఆన్‌లోని వరుస క్రమం ప్రకారం ఈ సూరహ్ 87వ ది. ఈ సూరత్‌లో 17 ఆయత్‌లు మరియు ఒక రుకూ ఉన్నాయి.

బిస్ మిల్లాహిర్ రెహ్‌మాన్ నిర్రహీమ్ అల్లాహ్ పేరుతో మొదలు పెడుతున్నాను ఎవరైతే కరుణించేవాడో, అమితమైన కరుణా స్వభావం కలవాడో

1. సబ్బిహిస్మ రొబ్బికల్ అత్‌లా నీ యొక్క ప్రభువును స్తుతించు, ఎవరైతే మహోన్నతుడో,

2. అల్లజీ ఖలక ఫ సవ్వా ఎవరైతే మొత్తాన్ని సృష్టించాడో, మరయు (వాటిని) సరియైన రీతిలో సృష్టించాడో,

3. వల్లజీ కద్దర ఫ హదా మరియు ఎవరైతే అన్నిటికీ వాటి వాటి ప్రత్యేకతలను ఇచ్చిఉన్నాడో, తరువాతి (వాటికి) దారి చూపించాడో,

(1) అల్లాహ్ తఆలా ఈ లోకంలో, ప్రతీ వస్తువుని మరియు జీవిని ఒక ప్రత్యేకతతో సృష్టించాడు. ఆ తరువాత, ఆ ప్రత్యేకతలతో ఈ లోకంలో జీవించే పద్ధతులను కూడా నేర్పించాడు.

4. వల్లజీ అఖ్‌రజల్ మర్‌ఆ మరియు ఎవరైతే (భూమి నుండి) పచ్చని చెట్లను తీసాడు (మొలిపింపజేసాడు)

5. ఫజఅలహూ గుస్సాఅన్ అఖ్వా మరియు దానిని నల్లటి చెత్తా చెదారంగా మార్చి వేశాడు.

(2) ఇక్కడ చెప్పదలచించి ఏమిటంటే, ఈ లోకంలో సృష్టించబడినవి అన్నినూ తమకు అనుకూలించిన కొంత సమయం ఒక వెలుగు వెలిగిన తరువాత, అవి వెలుగును కోల్పోయి చివరకు అంతరించిపోతాయి.

6. స నుక్‌రివుక ఫలా తన్‌సా (ఓ ప్రవక్తా!) మేము మీకు చదివిస్తాము, తిరిగి నీవు (ఖుర్‌ఆన్‌ను) మర్చిపోవు,

7. ఇల్లా మాషా అల్లాహ్. ఇన్నహూ యత్‌లముల్ జహ్‌ర వమా యఖ్‌ఫా. వాటి తప్ప, వేటినైతే అల్లాహ్ (మరిచిపోయేట్లు చేయాలనుకుంటాడో) కోరుకుంటాడో (3) , నిశ్చయంగా అతడు (అల్లాహ్), బయటకు కనిపించే వాటి గురించి మరియు దాగి ఉన్నవాటి గురించి సైతం తెలుసు.

(3) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారికి, ఖుర్‌ఆన్‌లోని కొంత భాగం మర్చిపోతారేమో అన్న భయం వెంటాడుతూ ఉండేది. అల్లాహ్ తఆలా ఈ ఆయత్ ద్వారా, 'మిమ్ములను ఖుర్‌ఆన్ మర్చిపోయేలా చేయము' అని సమాధాన పరిచారు. అల్లాహ్ తఆలా రద్దు చేయదలచిన ఆదేశాలను మర్చిపోతే కనుక మర్చిపోవచ్చు-ఎలాంటివంటే సూరహ్ బకరహ్ (106/2) లో వివరించబడినదో.

8. వ నుయస్సిరుక లిల్ యుస్‌రా మరియు మిమ్మల్ని సులవైన మార్గమున (మతమైన ఇస్లాం ప్రకారంగా) అనుసరించడాన్ని సులభతరం చేస్తాము(4)

(4) అల్లాహ్ తఆలా, ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ద్వారా ప్రసాదించిన మతము వ్యక్తిగతంగా చాలా సులువైనది. అంతే కాక, అటువంటి సులవైన మతమును అనుసరించడానికి, ఇంకా సులభతరం చేస్తాము అని చెప్పడం జరిగింది.

9. ఫ జక్కిర్ ఇన్న ఫఅతిజ్ జిక్రా	అందుకే నీవు హితోపదేశం చేస్తూ ఉండు (వారికి హితోపదేశం) లాభం చేకూరుస్తుందేమో.
10. స యజ్జక్కరు మయ్ c యఖ్షా	ఎవరైతే అల్లాహ్‌కు భయపడతాడో, కచ్చితంగా అతడు హితోపదేశాన్ని స్వీకరిస్తాడు.
11. వ యత జన్నబుహల్ అష్‌క్రా	మరియు వాటికి(హితోపదేశానికి) దూరంగా ఉ –ంటాడు, ఎవరైతే దుర్భాగ్యవంతుడో.
12. అల్లజీ యస్‌లన్ నారల్ కుబ్రా	వాళ్ళే భయంకరమైన అగ్నిలో ప్రవేసిస్తారు (ప్రవేశింపబడతారు)
13. సుమ్మ లా యమూతు ఫీహా వలా యహ్‌యా	ఆ అగ్నిలో జీవంచడు మరియు చనిపోడు కూడా (5)

(5) అంటే జీవించి కూడా, జీవించడంలో ఉన్న సౌఖ్యాన్ని పొందలేడు.

14. కద్ అఫ్‌లహ మన్ c తజక్కా	(చివరకు) వారే విజయం సాధిస్తారు, ఎవరైతే పవిత్రతను ఎన్నుకున్నారో(ఇస్లాం ప్రకారం నడుచుకున్నారో),
15. వజకరస్మ రొబ్బిహీ ఫసొల్లా	మరియు తమ ప్రభువు నామాన్ని స్థుతించారో మరియు (వేళకు) నమాజులు ఆచరించారో.
16. బల్ తుఅర్‌సిరూనల్ హయాతద్	కానీ మీరు ఇహలోకపు జీవితానికి ప్రాముఖ్యాన్ని

దునియా	ఇస్తారు.
17. వల్ ఆఖిరతు ఖైరువ్ఁ వ అబ్ఁకా	కానీ, పరలోక జీవితమే (ఇహలోక జీవితానికంటే) ఉత్తమమైనది మరియు ఇంతకంటే (ఇహలోకపు జీవితం కంటే) శాశ్వతమైనది.
18. ఇన్న హాజా లఫిస్ సుహుఫిల్ ఊలా	ఈ విషయం, కచ్చితంగా, ఇంతకు ముందు వచ్చిన (పవిత్ర దైవ) గ్రంధాలలోనూ ఉంది (వివరించబడి ఉంది)
19. సుహుఫి ఇబ్రాహీమ వ మూసా	(హజ్రత్) ఇబ్రాహీమ్ మరియు (హజ్రత్) మూసా (అలైహిస్సలామ్‌లకు ఇవ్వబడిన) యొక్క గ్రంధాలలో.

ప్రియమైన పాఠకులారా, సంవత్సరపు మెంబరుషిప్ పూర్తయినవారు, దయ చేసి తమ మెంబరు షిప్ రుసుమును ఈ క్రింద ఇవ్వబడిన అడ్రసు ద్వారా మనీ ఆర్డర్ ద్వారా కానీ, లేక క్రింద ఇవ్వబడిన మా యొక్క బాంకు ఎకౌంట్‌లో జమచేయగలరు.

ఎకౌంటే పేరు: Mohd Abdul Qavi

ఎకౌంట్ నెంబరు మరియు బ్రాంచి: 035210011034204,
Andhra Bank, Malakpet Branch

మా అడ్రసు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్, 17-1-391/M/13, ఖాజా బాగ్ కాలనీ, సయీదాబాదు, హైదరాబాదు - 500059. ఫోను నం. 7702234385

సందేశం

(ముఖ్యంగా మన ఆడపడుచులకు)

సంపాదకులు

మన ఆడపడుచుల బాధ్యతలు – ఇస్లామీ పరిభాషలో

మనిషిని సృష్టించిన అల్లాహ్, ఈ మానవాళి యొక్క మనుగడ కోసం పురుషులను మరియు మహిళలను సృష్టించారు. మానవ సమాజ నిర్మాణంలో పురుషులకు మరియు మహిళలకు సమాన బాధ్యతలు ఉన్నాయి. మనందరి ప్రభువైన అల్లాహ్, పురుషులను మరియు మహిళలను వివిధ సామార్థ్యాలతో మరియు ప్రత్యేకతలతో సృష్టించారు. అలా, పురుషులను శారీరకంగా మహిళలకంటే బలమైనవానిగా మరియు శక్తిమంతమైనవానిగా సృష్టించారు. ఈ విషయం మనము రోజూ వారీ జీవితంలో మరియు పరిసరాలను గమనిస్తే మనకు అర్థమౌతుంది. అదే మహిళలలో **ప్రేమ** అనే ఒక బలమైన ప్రత్యేకతగా ఉంచారు. ఉదాహరణకు తన పిల్లలు మరియు తన భర్త పట్ల ప్రేమ.

అల్లాహ్ ప్రసాదించిన ఈ ప్రత్యేకతలను గుర్తించి తమ తమ విధులను వంద శాతం కృషి చేసి అమలు పరచాల్సిన అవసరం, మానవులైన మన పై ఉంది. ఒక తల్లి తన పిల్లలపై, ఒక భార్య తన భర్తపై, ఒక చెల్లి తన అన్నదమ్ములపై మరియు ఒక కూతురు తన తల్లిదండ్రులపై ప్రేమ మరియు ఆప్యాయతలు కలిగి ఉండాలి. ఉంటారు కూడా. ఇది జగమెరిగిన సత్యం.

అల్లాహ్ ప్రసాదించిన ఈ సామర్థ్యానికి మరొక కోణం కూడా ఉంది. ఒక మహిళ, ఈ సమాజం పై మగవానికంటే ఎక్కువగా ప్రభావం చూపగలదు. ఒక మహిళ మంచిగా ప్రవర్తిస్తే, తన వారిపై, తన భర్త, తన పిల్లలపై మరియు తన చుట్టూ ఉండే సమాజం పై అంతే మంచి ప్రభావం చూపగలదు. అదే ఒక మహిళ చెడుగా ప్రవర్తిస్తోనో లేక అసభ్యంగా ప్రవర్తిస్తే, అది తన వారి పై, తన పిల్లలపై, తన చుట్టూ ఉండే వారిపై మరియు ఈ సమాజంపై అంత కంటే ఎన్నో రెట్లు ఎక్కువగా చెడు ప్రభావం చూపుతుంది. ఈ రోజుల్లో జరుగుతున్నది కూడా అదే.

అల్లాహ్ పై ప్రేమ మరియు వారి పై ఉండవలసిన భయంతో ఒక స్త్రీ కనుక ఇస్లాం ప్రకారం నడుచుకుంటే, ఆ స్త్రీమూర్తిని అనుసరిస్తూ తన భర్త మరియు తన

పిల్లలు కూడా అల్లాహ్ చెప్పిన విధంగా నడుస్తూ, అల్లాహ్‌నకు విధేయులుగా ఉంటారు. తన భర్త మరియు తన బంధువులు ఒక వేళ ఇస్లాంకు వ్యతిరేకంగా నడుస్తూ ఉన్నా, తాను వారికి నచ్చ చెప్పి వారిని అల్లాహ్ మెచ్చిన సరియైన దారిలోకి తెచ్చుకుంటుంది. అలా కాక ఒక స్త్రీ తన స్థాయిని మరచి ప్రవర్తించిననూ లేక సిగ్గు బిడియాన్ని విడచి ప్రవర్తించిననూ, దాని ప్రభావం అందరిపై పడుతుంది. అందుకే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఒక హదీసులో, 'స్త్రీ, షైతాను అమ్ముల పొదలో ఉన్న ఒక బాణము (అస్త్రము)' అని వివరించారు. షైతాను కూడా మానవులను అల్లాహ్ నుండి దూరంగా ఉంచడానికి మరియు తప్పుడు దారిలో నడిపించడానికి మహిళలను పావులుగా ఉపయోగిస్తూ ఉంటాడు.

<u>మహిళలు ఉండవలసిన తీరు తెన్నులు – ఇస్లామీ పద్ధతి</u>

ఇస్లాంలో మహిళకు ఒక ఉన్నత స్థానం ఉన్నది. ఇస్లాం, మహిళను ఒక సిగ్గు మరియు బిడియము కలిగి ఉన్న పవిత్రురాలిగా, నైతికత కలిగిన ఒక పుణ్యురాలిగా మరియు అలాగే మంచి ప్రవర్తన కలిగి ఉండే ఉత్తమురాలిగా అభివర్ణిస్తుంది. మరియు మానవాళి యొక్క ప్రభువైన అల్లాహ్ మరియు వారి ఆఖరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఉత్తమమైన మహిళకు ఉండవలసిన లక్షణాలు ఇవే అని వివరించారు.

అల్లాహ్ యొక్క ఆదేశాలు:

1. "వ కర్న ఫీ బుయూతికున్న వ లా తబర్రజ్న తబర్రుజల్ జాహిలియ్యతిల్ ఊలా వ అకిమ్‌నస్సలాత వ ఆతీనజ్జకాత వ అతిఅ్‌నల్లాహ వ రసూలహ్. ఇన్నమా యురీదుల్లాహు లియుజ్‌హిబ అన్‌కుముర్రిజ్స అహ్‌లల్ బైతి వ యుతహ్హిరకుమ్ తత్‌హీరా."

(సూరతుల్ అహ్‌జాబ్: 33)

అంటే, "మీరు మీ ఇళ్ళలో ఉండండి. మరియు ఇంతకు ముందు (పూర్వ కాలంలో) చేసినట్లుగా ఇతర పురుషులకు తమ అలంకరణను ప్రదర్శిస్తూ తిరగకండి. మరియు నమాజులు చదవండి. మరియు జకాత్ ఇవ్వండి. మరియు అల్లాహ్ మరియు వారి ప్రవక్తలకు విధేయులై ఉండండి(అంటే వారు చెప్పిన విధంగా నడుచుకోండి). ఓ ప్రవక్త యొక్క ఇంటివారా(భార్యలారా)! అల్లాహ్, మీలో చెడును దూరం చేసి మిమ్మలని అత్యంత సంపూర్ణమైన పరిశుద్ధులుగా చేయాలనుకుంటున్నాడు."

2. "వ కుల్ లిల్ ముత్‌మినాతి యగ్‌జుజ్‌న మిన్ అబ్‌సారిహిన్న వ యహ్‌ఫజ్‌న

ఫురూజహున్న వలా యుబ్‌దీన జీనతహున్న ఇల్లా మా జహర మిన్‌హా వల్ యజ్‌రిబ్‌న బిఖుమురిహిన్న అలా జుయూబిహిన్న, వలా యుబ్‌దీన జీనతహున్న ఇల్లా లిబుఊలతిహిన్న అవ్ ఆబాఇహిన్న అవ్ ఆబాఇ బుఊలతిహిన్న అవ్ అబ్‌నాఇహిన్న అవ్ అబ్‌నాఇ బుఊలతిహిన్న అవ్ ఇఖ్‌వానిహిన్న అవ్ బనీ ఇఖ్‌వానిహిన్న అవ్ బనీ అఖవాతిహిన్న అవ్ నిసాఇహిన్న అవ్ మా మలకత్ ఐమానుహున్న అవిత్తాబిఈన గైరి ఉలిల్ ఇర్‌బతి మినర్రిజాలి అవిత్ తిఫ్‌లిల్ లజీన లమ్ యజ్‌హరూ అలా ఔరాతిన్నిసాఇ వలా యజ్‌రిబ్‌న బి అర్‌జులిహిన్న లియుత్‌లమ మా యుఖ్‌ఫీన మిన్ జీనతిహిన్న. వ తూబూ ఇలల్లాహి జమీఅన్ అయ్యుహల్ ముత్‌మినూన లఅల్లకుమ్ తుఫ్‌లిహూన్."

(సూరతుల్ నూర్:31)

అంటే, "మరియు అలాగే (ఓ ప్రవక్తా) విశ్వాసులైన స్త్రీలతో (కూడా) చెప్పండి! (వాళ్ళు కూడా) తమ చూపులను క్రిందకు దించి ఉంచవలసిందిగా మరియు తమ మర్మాంగాలను కాపాడుకోవలసినదిగా మరియు (జాగ్రత్త పడిన తరువాత కూడా) బయటకు కనబడిపోయే తమ అలంకారాన్ని తప్ప మిగతా అలంకారాన్ని ఎవరి ముందు చూపకుండా ఉండవలసింగా–మరియు (అన్ని వేళలా) తమ గుండెలపై (వక్షస్థలాలపై) దుప్పటి కప్పుకొని ఉండవలసిందిగా మరియు తమ అలంకారాన్ని ఎవరి ముందు ప్రదర్శించకండి, ఈ క్రింది వారి తప్ప–తమ భర్తలు ముందు, (మెహ్‌రమ్‌ల ముందు) అంటే తమ తండ్రి ముందు లేక తమ భర్త యొక్క తండ్రి(అంటే మావగారు) ముందు లేక తమ కుమారుల ముందు లేక తమ భర్తల యొక్క కుమారుల ముందు లేక తమ సోదరుల కుమారుల ముందు లేక తమ అక్కాచెల్లెళ్ళ కుమారుల ముందు లేక తోటి (విశ్వాసులైన) ఆడవారి ముందు లేక తమ ఆధీనంలో ఉన్న బానిస స్త్రీల ముందు లేక ఆ పనివారు ఎవరిలోనైతే ఎటువంటి లైంగిక వాంఛలు ఉండవో అటువంటి వారి ముందు (అంటే ముసలివారు లేదా మతిస్థిమితంతో పాటు లైంగిక వాంఛలు లేని పనివారి ముందు) లేక చిన్నపిల్లలు ఎవరిలోనైతే ఆడవారిలో దాగి ఉన్న అవయవాల గురించి తెలియదో అటువంటి వారి ముందు.

మరియు విశ్వాసులైన మహిళలు దాచి ఉంచిన అలంకారం బయటకు వినపడేలా తమ పాదాలతో నేలను బలంగా తాకుతూ నడవరాదు.

మరియు ఓ విశ్వాసులారా! మీరందరూ అల్లాహ్ ముందు పశ్చాత్తాపం చెందండి (క్షమాపణలు కోరుకోండి), మీరు సాఫల్యం పొందడానికి.

3) "యా అయ్యుహన్నబియ్యు కుల్లి అజ్‌వాజిక వ బనాతిక వ నిసాఇల్ ముత్‌మినీన

యుద్నీన అలైహిన్న మిన్ జలాబీబిహిన్న్. జాలిక అద్నా అన్ ఁ యుత్రఫ్న ఫలా యుత్జైన్. వ కానల్లాహు గఫూరర్ రహీమా." (సూరతుల్ అహ్జాబ్:59)
అంటే, "ఓ ప్రవక్తా! మీరు మీ భార్యలతో, మీ కూతుళ్ళతో మరియు విశ్వాసులైన స్త్రీలతో ఇలా చెప్పండి–తమ దుపట్టాలను (తమ ముఖాలపై నుండి) పూర్తిగా జారవిడవాలని (అంటే దుపట్టాతో ముఖాన్ని కప్పి ఉంచాలని)–ఇలా చేయడం వలన

పైన పేర్కొన్న ఆయత్‌లతో మనకు అర్థమయ్యేది ఏమిటంటే, ఖుర్‌ఆన్ మరియు హదీసులు, మహిళలు ఎలా ఉండాలన్న విషయాన్ని స్పష్టంగా పేర్కొన్నాయి. ఇంక మిగిలింది ఏమిటంటే దాసులమైన మనము అంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఉమ్మత్‌కు చెందిన ఆడపడుచుల పైన పేర్కొన్న విధంగా తమను తాము మలుచుకుని(అంటే తమని తసము ఖుర్‌ఆన్ మరియు హదీసులకు అనుగుణంగా మార్చుకుని) ఇహలోక జీవితాన్ని గడిపి, పరలోకంలో వేచి ఉన్న స్వర్గానికి తయారయ్యి వెళ్ళాలి.

అసలు ప్రశాంతమైన మనస్సుతో ఈ క్రింది విషయమై ఆలోచిస్తే మనము ఎలా ఉండాలన్న విషయం అర్థమయిపోతుంది. అరబీ భాషలో 'ఔరత్' అంటే 'దాయ తగినది' అని అర్థం. దీనితోనే మనకు ఔరత్ అంటే స్త్రీ ఎలా ఉండాలన్న విషయం అర్థమయిపోతుంది. అరబ్‌లో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు రాక ముందు స్త్రీ యొక్క పరిస్థితి చాలా దయనీయంగా ఉండేది. ఇది ఒక్క అరబ్‌లోనే కాదు ప్రపంచంలో ఎక్కడ చూసిన అంతే. స్త్రీని ఒక ఆట వస్తువుగా లేక లైంగిక వాంఛలు తీర్చుకునే ఒక సాధనంగా మాత్రమే చూసేవారు. వారితో నలుగురిలో ఆడి పాడించేవారు. వ్యభిచారం చేసేవారు. పవిత్రమైన బంధాలను కూడా చూడకుండా మృగాల్లాగా ప్రవర్తించేవారు. ఇంకా చెప్పుకుంటూ పోతే సమాజంలో వారికి ఎటువంటి స్థానం లేకుండా చేసారు. కానీ, అల్లాహ్ యొక్క ఆఖరి ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు తిరిగి ఇస్లాంను అందరికీ పరిచయం చేసిన తరువాత, స్త్రీ ఆదర్శప్రాయమైన జీవితం గడపసాగింది.

కానీ దురదృష్టకరమైన చేదు నిజం ఏమిటంటే, అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తున్న ఈ రోజుల్లో, మన ఆడపడుచుల పరిస్థతి తిరిగి ఆటవిక సమయంలోని పరిస్థుతులలాగానే తయారయ్యింది. ఆ రోజుల్లో జరిగిన వాటికి ఇంగ్లీషులో ఒక లేబుల్ పెట్టేసి దర్జాగా అవే పనులను చేయిస్తున్నారు. మన ఆడపడుచులు కూడా–పిల్లుల్లాగా

కళ్ళు మూసుకుని–వాటినే ఆచరిస్తున్నారు. ఏదైనా అంటే, జెనేరేషన్ బట్టి మారాలని, ఎదురు సమాధానమిస్తున్నారు. ఒకప్పటి పవిత్రురాలైన మహిళ, ఫ్యాషన్ అంటూ ఆధునిక సంస్కృతి వైపు నడుస్తోంది.

ఇలా జరుగుతుందన్న విషయాన్ని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు 1400 సంవత్సరాల ముందే పేర్కొన్నారు. అప్పట్లో ఈ విషయాన్ని విన్న ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి అనుచరులు., అంటే సహాబీలు ఆశ్చర్యపోయి ఇలా కూడా జరుగుతుందా అని అడిగారు. వారు ఈ పరిస్థుతులను ఊహించనుకూడా లేకపోయారు.

ఈ రోజుల్లో మన ఆడపడుచుల శీలం మార్కెట్లలోని హోర్డింగ్‌లపై, దుకాణాలలో, ప్రకటనలలో, హోటళ్ళలో, బాజార్లలో, గోడలపై, సినిమాలలో, చౌరస్తాలలో, సాధారణ లేబుళ్ళపై, పార్టీలలో వేలం వేస్తున్నారు. ఇంకా దారుణమైన విషయం ఏమిటంటే కొన్ని చోట వీరి శీలాన్ని, భర్త ఒక్కడే చూడవలసిన మరియు అనుభవించవలసిన శీలాన్ని, ఎందరో ఉచితంగా చూస్తున్నారు. ఒక మంచి వ్యక్తిత్వమున్న మనిషి తల ఎక్కడ పెట్టుకోవాలో తెలియక సిగ్గుతో చచ్చిపోయే విషయమేమిటంటే మందులు, ఆహార పొట్లాల ప్రకటనలలో కూడా మహిళలను నగ్నంగా చూపించడం జరుగుతోంది. ఇంకా వారితో వేయించే డ్రెస్సుల విషయమైతే చెప్పనే అవసరం లేదు.

డ్రస్సులంటే ఇక్కడ ఒక విషయం చెప్పాలి. తమ తమ వస్తువులను అమ్ముకోవడానికి మన ఆడపడుచులకు చిన్న చిన్న మరియు సగం సగం బట్టలు వేయిస్తున్నారంటేనే 'మన ఖర్మ' అని చెప్పుకోవాలి. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ రోజుల్లో, స్వయానా తండ్రే తన కూతురికి ఇలాంటి బట్టలు కొనిపించడమే కాక ఆ బట్టలను తొడిగించి తనతో పాటూ బయటకు తీసుకు వెళ్తున్నాడు. ఇలాంటి పరిస్థుతులకు ఇంక ఏమని చెప్పాలో కూడా అర్ధం కావట్లేదు.

మహిళ అంటేనే స్వతహాగా ఒక ఆకర్షణ. తాను వేసుకున్న బట్టలు కూడా ఆకర్షణే. తాను ధరించినవి ఉదాహరణకి గాజులు, కాళ్ళ పట్టీలు, గజ్జెలు, చెవిపోగులు, వడ్డాణం మొదలైనవి అన్నీ కూడా ఇతరులను ఆకర్షిస్తూ ఉంటాయి. ఈ ఆకర్షణ నుండి తనను తాను కాపాడుకోవాలి. అంతే కాక ఇతరులను కూడా ఈ ఆకర్షణకు గురి కాకుండా చూడాలి. అందుకు పాత రోజులలో ఒక పెద్ద బట్టలో తనను తాను చుట్టుకుని తనని తాను దాచుకునేది. దానికి మరొక రూపమే బుర్ఖా. ఇలా దాచుకోవడమనేది ఇస్లామీ సంస్కృతి. అందుకే బుర్ఖా కూడా ఇస్లామీ సంస్కృతిలో ఒక భాగమై పోయినది.

కానీ దౌర్భాగ్యమైన విషయమేమిటంటే, ఈ రోజులో బుర్ఖాలు ఎలా తయారు అవుతున్నాయంటే–స్త్రీ యొక్క ఆకర్షణను దాయడం మాట దేవుడెరుగు–బుర్ఖానే ఒక ఆకర్షణగా తయారు అవుతున్నాయి. ఎంత సిగ్గు చేటు.

ఈ పరిస్థితి ఇలా ఉండడం వల్ల మరియు పరదా వ్యవస్థ సరిగా పాటించకపోవడం వల్ల మరియు అసభ్యత పేట్రేగి పోవడం వల్ల సమాజంలో అనేకానేక తప్పుడు విషయాలు జరుగుతున్నాయి. అనైతిక కార్యకలాపాలు మరియు పిల్లలలో చెడు ప్రవర్తన రోజు రోజుకూ పెరిగిపోవడం జరుగుతోంది.

1) నేడు వ్యభిచారం సర్వ సాధారణము అయిపోయింది.

2) అసాధారణమైన అక్రమ లైంగిక సంబంధాలు సమాజంలో సాధారణము అయిపోయినాయి. ఎంతలో అంటే సమాజంలోని ప్రతి వ్యక్తి వీటిని చూసి కూడా ఇదేముందిలే అంటూ వెళిపోతున్నాడు.

3) మగవారు తమలోని సహజమైన లైంగిక కోరికలను సరియైన దారిలో తీర్చుకునడానికి బదులుగా ఆ కోరికలను తప్పుడు మార్గంలో తీర్చుకుంటున్నారు.

4) ఇలా విచ్చలవిడిగా ఎక్కడ చూసినా, ఎవరిని చూసినా ఆకర్షణకు లోనవడం వల్ల లైంగిక కోరికలు ఎక్కువ అయిపోయిపోతున్నాయి. ఆ కోరికలను సహజమైన పద్ధతులకు వ్యతిరేకంగా తీర్చుకోవడం వల్ల, ఉన్న మగతనాన్ని కోల్పోయి తమ భాగస్వాములను సంతోషపరచలేక పోతున్నారు.

5) యువకులు మరియు యువతుల మధ్య ఉండవలసిన సహజమైన దూరం ఉండడం లేదు. అందువల్ల అందరిలో ఉండవలసిన సిగ్గు మరియు బిడియం తగ్గిపోతున్నాయి. దాని పర్యవసానంగా తప్పుడు ప్రవర్తనలు పెరిగిపోతున్నాయి.

6) వేసుకునే డ్రస్సులను చూసి ఎవరు మగ మరియు ఎవరు ఆడ అని తెలుసుకోలేకపోతున్నాము. మగవారు ఆడవారి దుస్తులను మరియు ఆడవారు మగవారిలాగా తయారయ్యి తిరుగుతున్నారు.

7) లైంగిక వాంఛలే ప్రధానము అన్నట్టుగా కుల, మత భేదాలు లేకుండా అక్రమ సంబంధాలు పెరిగి పోతున్నాయి. ఇవే కాక ఇంకా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి.

ప్రియమైన సోదరీమణులారా! ఈ ప్రపంచం మిమ్మల్ని రైట్ ఆఫ్ వుమెన్ అన్న నినాదంతో తప్పుడు దారి పట్టిస్తున్నది. మనస్సు యొక్క కళ్ళు విప్పి చూస్తే మీకే అర్థమౌతుంది.

Cont on Pg.No: 24

కాదియానియత్

ఒక విశ్లేషణాత్మక అధ్యయనం

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

ఈ భూలోకంలో మానవుల రాక మొదలు, మానవాళిని సరియైన దారిలో నడిచేలా చేయడానికి మరియు దాసులమైన మనము అల్లాహ్ యొక్క సాన్నిహిత్యం పొందడానికి, అల్లాహ్ సమాయానుకూలంగా (అంటే కాలాన్ని బట్టి మరియు పరిస్థుతులను బట్టి) ధర్మాలను ఇచ్చారు. ఆ ధర్మాలలో జీవితాన్ని ఎలా గడపాలి మరియు ఎలా గడపకూడదు అన్న విషయాలను పొందు పరచి ఉన్నారు. ఇలా పంపిన ధర్మాలను మానవాళికి అర్థమయ్యేలా వివరించి భోదించడానికై, ఆ ధర్మాలతో పాటుగా ప్రవక్తలను కూడా పంపించారు. అలా సుమారుగా 1 లక్షా ఇరవై వేల మంది ప్రవక్తలను పంపించారు.

ఈ సృష్టి యొక్క కర్త మరియు ప్రభువైన అల్లాహ్, మానవాళి కొరకు ఇస్లాంను చివరి మరియు సంపూర్ణమైన ధర్మముగా పేర్కొన్నారు. ఈ క్రమంలో అల్లాహ్ పంపిన ఆఖరి ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు. అలాగే వారికి, చివరిదైన దైవ గ్రంధము 'ఖుర్ఆన్'ను ప్రసాదించారు. ప్రళయ దినం వరకు మరే గ్రంధము అవతరించదు. మరే ఇతర గ్రంధము అవసము పడదు కూడా. ఎందుకంటే, 'ఖుర్ఆన్' సంపూర్ణమైన గ్రంధమని అల్లాహ్యే స్వయంగా పేర్కొన్నారు.

ఇది ఒక వాస్తవం. ఎందుకంటే ఈ పై విషయాలను స్వయానా అల్లాహ్, తన చివరి ప్రవక్త అయిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిచే ఈ విషయాలను మనకు తెలియజేసారు. కానీ, కొంత మంది దౌర్భాగ్యులు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కాలంలోనే, మేము కూడా దేవుని ప్రవక్తలమే అని వాదించారు. అలా నినదించినవారిలో కొంత మంది పశ్చాత్తాపపడి వెనక్కి తగ్గారు మరియు బడితెగించిన వారు కాలక్రమేణా తగిన ప్రతి ఫలాన్ని అనుభవించారు.

అటువంటి దౌర్భాగ్యులలో మిర్జా గులామ్ ఎహ్మద్ ఖాదియానీ ఒకడు. ముస్లింలను తన వైపు మరల్చుకోవడానికి మొదట ఇస్లాం కోసం కృషి చేసే వాడిలా నటించాడు.

కొంత కాలానికి ప్రజల్లో గుర్తింపు పొందిన తరువాత తన అసలు రూపాన్ని వెల్లడించాడు. మొదట తాను దేవుని యొక్క గొప్ప భక్తుడని చాటుకొన్నాడు. తరువాత తానే రాబోయే మెహెదీనని, ఆ తరువాత దజ్జాల్‌ను హతమార్చే మసీహ్‌ను నేనేనని ప్రకటించుకొన్నాడు. ఆ తరువాత పిచ్చి తలకెక్కి నేనే చివరి ప్రవక్తనని ప్రకటించుకొన్నాడు.

అలా ప్రకటించుకోవడంతో, ఇస్లాం యొక్క సరియైన జ్ఞానం లేని ముస్లిమ్‌లు ఆ మాటలను నమ్మారు. నమ్మడమే కాక అతడి వలలో చిక్కుకున్నారు. ఆనాడు మిర్జా గులామ్ ఎహ్మద్ కాదియానీ నాటిన విషబీజం, నేడు మహా వృక్షంలా మారింది. అభం సుభం తెలియని గ్రామాల్లోన్ని ముస్లిమ్‌లను లక్ష్యంగా చేసుకొని వారిని తప్పు దోవ పట్టిస్తున్నారు.

సంతోషకరమైన విషయము ఏమిటంటే, ఆ రోజు నుండి ఈ నాటి వరకు ఇస్లాం యొక్క స్వచ్ఛమైన మత పెద్దలు కాదియానీలను వెంబడిస్తూ, వారిని అణిచి వేస్తున్నారు. ఇన్షాఅల్లాహ్, ఈ కలుపు మొక్కను పీకి సశ్యశ్యామలమైన పంటను కాపాడడానికి ఎల్లవేళలా ఇస్లాం యొక్క మత పెద్దలు తమ కర్తవ్యాన్ని నెరవేరుస్తూనే ఉంటారు.

ఒక్క ముక్కలో చెప్పాలంటే, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిచే అల్లాహ్ మనకు భోదించిన ఇస్లాం మరియు మిర్జా గులామ్ ఎహ్మద్ కాదియానీ చెప్పే ఇస్లాం వేరు. అసలు వాళ్ళు వాదించేది ఇస్లామే కాదు. మన పాఠకులు వాళ్ళ వలలో చిక్కుకోకూడదని మరియు ఇప్పటికే చిక్కుకున్నవారు వాస్తవాలను తెలుసుకుని బయటపడతారన్న సదుద్దేశ్యంతో మీ సేవలో ఈ సంచిక.

ఇస్లామ్-ఖాదియానియత్ మౌలిక విబేధాలు

